# కర్నూలు | నంద్యాల



## వార్త



18 మార్చి 2023 | శనివారం | పేజీలు 4


# ఉగాది ఉత్సవాల్లో భక్తులకు మెరుగైన సేవలు అందించండి



**నంద్యాల, మార్చి 17, ప్రభాతవార్తః** ద్వాదశ జ్యోతిర్లింగమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో ఈనెల 19 నుంచి 23 వరకు ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఉగాది పండుగను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని శ్రీశైల పుణ్యక్షే త్రానికి కర్నాటక, మహారా ష్ట్ర రాష్ట్రా ల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, వైద్యశిబిరాలు, పోలీస్‌బందోబస్తు తది తర అంశాలపై మెరుగైన సేవలు అందించాలన్నారు. ఉగాది ఉత్సవాలకు 5 లక్షల మంది వచ్చే అవకాశం ఉందన్నారు. హోటల్స్, దుకాణదారులు అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలంలో 150 మంది పోలీసులను మోహరించామని బందోబస్తు విషయంపై కర్నాటక డిజిపితో మాట్లాడామని కర్నాటక నుంచి కూడ 300 మంది పోలీసులు బందోబస్తుకు వస్తున్నారన్నారు. అన్ని పార్కింగ్ ప్రదేశాల్లో కన్నడ మాట్లాడే వ్యక్తులను అనౌన్సర్‌గా ఏర్పాటు చేయాలన్నారు. ఈఓ లవన్న మాట్లాడుతూ దేవాలయంలోని అంతర్భాగంలో గర్భాలయ క్షేత్రాలు, కుంకుమార్చన కార్య క్రమాలు ఈనెల 23వ తేది వరకు నిలుపుదల చేశామన్నారు. జిల్లా అటవీ అధికారి చాలంగ్ టేరాన్ మాట్లాడుతూ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఫారెస్టు టోల్‌గేట్లను 24 గంటలపాటు అనుమతిస్తున్నామన్నారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రామచంద్రారెడ్డి

**: ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్సీపీ హవా..**



**కర్నూలు, మార్చి 17, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతుంది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఎంవీ రామచంద్రారెడ్డి ఘన విజయం సాధించారు. ఏపీటీఎఫ్ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాస్‌రెడ్డిపై 169 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కౌంటింగ్ ప్రక్రియ ఉత్కంఠ భరితంగా సాగింది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రామచంద్రారెడ్డి కి 10787 ఓట్లు రాగా, ఏపీటీఎఫ్ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాస్‌రెడ్డి కి 10618 ఓట్లు వచ్చాయి. మూడో ప్రాధాన్యత ఓట్లతో ఎంవీ రామచంద్రారెడ్డి విజయం సాధించారు. తూర్పు రాయలసీమ టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గెలుపొందారు. ఆయన సుమారు రెండు వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు..

'స్థానిక' ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ క్లీన్‌స్వీప్

స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేసింది. మొత్తం 9 స్థానాలనూ కైవసం చేసుకుంది. వీటిలో 5 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలు జరిగిన మిగతా 4 స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. కాగా, పట్టభద్రుల స్థానాలలో మాత్రం వైసిపి కి గట్టి దెబ్బతగిలింది.. మొత్తం మూడు స్థానాలకు ఎన్నికలు జరగగా రెండు చోట్ల టిడిపి సంపూర్ణమెజార్టీ తో దూసుకుపోతున్నది.. రాయలసీమ స్థానంలో వైసిపి,టిడిపి ల మధ్య పోరు హోరాహోరిగా కొనసాగుతున్నది.

పశ్చిమ రాయలసీమలో వైకాపా స్వల్ప ఆధిక్యంకడప -అనంతపురం-కర్నూలు జిల్లాల (పశ్చిమ రాయలసీమ) పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. పట్టభద్రుల స్థానానికి 49 మంది పోటీలో ఉన్నారు. పోలైన 2,45,576 ఓట్లను లెక్కించే ప్రక్రియ సాగుతోంది. ఒక్కో రౌండ్లో 24 వేల ఓట్ల చొప్పున లెక్కిస్తున్నారు. 7వ రౌండ్ లెక్కింపు పూర్తయిన తర్వాత వైకాపా అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి 65,136 ఓట్లు, తెదేపా అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్రెడ్డికి 63,754 ఓట్లు పోలయ్యాయి. ఇప్పటి వరకు చెల్లని ఓట్లు 13,092 గుర్తించారు. మొత్తం ఏడు రౌండ్లు పూర్తయ్యే సరికి వైకాపా అభ్యర్థి రవీంద్రారెడ్డి 1,382 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పటి వరకు ఏడు రౌండ్ల ద్వారా మొత్తం లెక్కించిన ఓట్లు

# ప్రభుత్వ వైద్యశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**ఎమ్మిగనూరు క్రైం,మార్చి 17 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాల, 26వ వార్డు సచివాలయాన్ని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగుల సమస్యలు, వైద్యుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో ఏఎన్ఎం పని తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీల నెలల వారిగా రికార్డులో నమోదు సరిగ్గా చేయకపోవడంతో ఏఎన్ఎం పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఎండకాలం మొదలు కావడంతో సన్ స్ట్రోక్ వచ్చే పరిస్థితులు ఎక్కువగా ఉంటాయని, ప్రతి ఒక్కరు అవసరం అయితే తప్ప బయటకు రాకూడదని, వచ్చినా జాగ్రత్తలు పాటించాలని, అలాగే హెచ్1బి1 వైరస్ పట్ల కూడ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.



# తనిఖీ అధికారులు ఎక్కడా..?

- కాసుల కక్కుతితోనే విద్యార్థులకు నాసిరకం ఆహారం
- సంఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు, నాయకుల హడావిడి



**నంద్యాల, మార్చి 17, ప్రభాతవార్తః** జిల్లాలో గురువారం రాత్రి పాణ్యం మండలం నెరవాడ ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో వారు తిన్న ఆహారం ఫుడ్‌ఫాయిజన్‌గా మారడంతో 50 మంది విద్యార్థులు హుటాహుటిన నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రతే ్యక చర్యలు తీసుకోవడంతో ప్రాణపాయం నుంచి బయటపడ్డారు. శుక్రవారం జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు తదితరులు విద్యార్థులను పరమార్శించి వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి డాక్టర్ల బృందం ప్రతే ్యక చికిత్సలు నిర్వహించాలని కలెక్టరు అదేశించారు. ఏ ఒక్క విద్యార్థికి ప్రాణపాయం లేకుండా చూడాలని వైద్యులను అదేశించారు. గిరిజనుల సంక్షేమం కోసం కోట్ల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుచేస్తున్నప్పటికి ఇక్కడ పనిచేసే అధికారులు మాత్రం కాసుల కోసం మీకెంత నాకెంత అనే విధంగా ఉందనే అరోపణలతో ఈ సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ప్రజాసంఘాలు అరోపిస్తున్నాయి. హాస ్టళ్ళలో పనిచేసే అఫీసర్ల వారి బంధువులు ఏర్పాటు చేసిన దుకాణాల నుంచి నాసిరకం సరుకులు, నాసిరకం కూరగాయలు, తినుబండరాలు తదితర వస్తువులను హాస్టళ్ళకు తెస్తున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. అనాటి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ జనవరి 20వ తేదిన నెరవాడ పాఠశాలలో గిరిజనులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రెండు నెలలు గడువకముందు అదే పాఠశాలలో విద్యార్థులు విషతుల్య ఆహారానికి గురై ఆసుపత్రి పాలుకా వడం విద్యార్థుల తల్లిదండ్రులు అందోళనకు గురిచేస్తుంది. గత కొద్ది రోజుల క్రితం పోలూరు ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు,నంద్యాల పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులు విషతుల్య ఆహారంతో ఆసుపత్రుల్లో చేరుతున్నారు.దీనికి ఎక్కడో ఒకచోట పులిస్టాఫ్ పెట్టాలని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, విద్యా ర్థుల తల్లిదం డ్రులు పేర్కొంటున్నారు. దీనిపై జిల్లా కలెక్టరు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతే ్యక దృష్టిపెట్టి కమిటీ ఏర్పాటు చేస్తే విద్యార్థుల భవిష్యత్తు బాగుటుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలల్లో విద్యార్థులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నా తనిఖీచేసే అధికా రులు, కళాశాలలు నిర్వహించే అధికారులు కాసులకు కక్కృతిపడి నాసిరకం తిండి పెట్టడంతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్న సంఘటనలు ఇటీవల కాలంలో నంద్యాల జిల్లాలో చోటుచేసుకున్నాయి.**

# ప్రకృతి కన్నెర్ర..!

- ఆ ఒక్క రాత్రి కాలరాత్రిఅంతా పాడైపోయింది
- కోట్లలో పంట నష్టం రాలిపోయిన చెట్లు ఆకులు పక్షులు
- నష్టము వేయడానికి అంచనాలకు అందని తీరు
- చేతికి వచ్చిన మిర్చి మొక్క జొన్న పంటలు వడగండ్ల వానపాలు



ప్రకృతి కన్నెర్ర చేసింది రైతు మాట మూగబోయింది గుండె పగిలేలా ఏడవాలంటే కూడా ఏడవలేని స్థితి ఒక్క రాత్రిలో ఒక్క గంటలో.. రైతుల తలరాతలు తలకిందులైన కాలరాత్రి .. రైతుకు ఎంత సహాయం చేస్తే కోలుకుంటాడు.. అంతా పాడైపోయింది **అప్పు వెన్ను తడుతుంది.** ఏ ఆకురాలిన చింతాకు రాలదంటారు కానీ చింత చెట్టు రాలి పచ్చని తివాచీల కనపడుతుంది వడగండ్ల వాన సృష్టించిన బీభత్సానికి చేతికి వచ్చిన పంటలు పాడైపోయి.. నేలను తాకాయి పెట్టిన పెట్టుబడి తో పాటు పంట చేతికొచ్చే సమయంలో కోట్లు కళ్ళ ముందు వడగండ్ల పాలయ్యాయి.. రైతుల కడుపులో మంటలు రేపాయి.. ప్రాణాలు కూడా వదలడానికి ఓపిక లేని పరిస్థితి.. రైతులను ఆదుకునేది ఎవరు..! అన్నదాత కన్నీటిని తుడిచి భరోసా ఇచ్చేది ఎవరు.. అన్ని ప్రశ్నలే.. చివరికి రైతు జీవితమే ఒక ప్రశ్నగా మారింది..! ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో **జవాబు దొరకని ప్రశ్న ఇదే..!**

**మిడుతూరు మార్చి 17, ప్రభాతవార్త :** గ్రామంలో వడగండ్లు పడి ఇద్దరు గాయాలు కాగా కారు అద్దాలు కూడా పగిలిపోయాయి జలకనూరు గ్రామంలో 100 దాకా చిలుకలు, గోరింకలు, ఇతర పక్షులు వడగండ్ల తాకిడికి ప్రాణాలు కోల్పోయాయి. ఆరబోసిన మిరప పంట వాన నీటి పాలయ్యాయి అరటి ,బొప్పాయి తోటలు నేల తా కి ఉపయోగం లేకుండా పోయాయి. జలకనూరు గ్రామంలో దాదాపు 500 ఎకరాల్లో పండుమిరప పంట, దాదాపు 600 ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వడగండ్ల వాన కు సర్వనాశనమైపోయాయి. మొక్కజొన్న పంట ఆకులు విరిగి నీలం తాకాయి. మిరప పంటలో మిరప కిందకు రాలి పగిలిపోగా చెట్టు మాత్రమే మిగిలింది మిరప పంటకు ఒక ఎకరాకు రెండు లక్షల రూపాయలు పెట్టుబడి వచ్చిందని ఒక కింటం ధర 25 వేల వరకు ఉందని 20 రోజులలో చేతికి వచ్చే పంట ఇలా పాడైపోయిందని రైతులు వాపోయారు మొక్కజొన్న పంట కూడా 25 రోజులలో వస్తుందనుకున్న పరిస్థితుల్లో ఆపంట వానపాలైందన్నారు ప్రభుత్వం తమను ఎలా ఆదుకుంటుందో గాని మా జీవితాలు సర్వనాశనమయ్యాయి అన్నారు ఒక్క గంట వానతో తమ భవిష్యత్తు నాశనమై కుటుంబాలు అప్పుల పాలయ్యాయి అని రైతులు తమ బాధను వ్యక్తం చేశారు. కొందరు రైతులు తమ భవిష్యత్తును గుర్తుకు చేసుకుంటూ కన్నీటి పరమత మవుతున్నారు. ఈ సమస్యపై జడ్పిటిసి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు పంట నష్టం అంచనాకు వ్యవసాయ అధికారులు తమ సిబ్బందితో పొలాల్లో పర్యటిస్తున్నారన్నారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని జడ్పిటిసి అన్నారు.

## మరో రెండు రోజులు వర్షాలు

**కర్నూలు, మార్చి 17, ప్రభాతవార్త :** ఏపీలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే, రాష్ట్రంలోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడిప్పుడే ఎండలు హీటెక్కుతున్న తరుణంలో అకాల వర్షాలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను కుదిపేశాయి. గులాబ్ తుఫాన్ గండంతో వానదేవుడు తరుముకొస్తున్నాడు. ప్రస్తుతం చర్ల సరిహద్దు ఆనుకొని ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జగదల్‌పూర్‌కు 65 కిలోమీటర్ల తెలంగాణలోని భద్రాచలానికి 120 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి)పేర్కొంది. అయితే రానున్న 24 గంటల్లో తుపాను మరింత బలహీనపడి అల్పపీడనంగా మారనుంది. మరోవైపు వాయుగుండం ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్రలోని విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంతోపాటు రాయలసీమ తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.ముందుగా ఈ నెల 16 నుంచి వర్షాలు కురుస్తాయని అంచనా వేసిన భారత వాతావరణ విభాగం (ఐఎండీ).. ఇప్పుడు ఒకరోజు తర్వాత.. అంటే ఇవాళ్టి నుంచే వర్షాలు ప్రారంభం అవుతాయని పేర్కొంది.. తుపాను ప్రభావంతో.. కోస్తాంధ్ర, రాయలసీమల్లో ఇవాళ్టి నుంచి నాలుగు రోజులపాటు వర్షాలకు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది.. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి, మరికొన్ని చోట్ల మోస్తారు.. అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.ఆ సమయంలో.. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి.. కొన్ని ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యి కొత్త రికార్డులు సృష్టించాయి. దీంతో ఈ వర్షాలు ఎండ నుంచి ఉపశమనం కలిగిస్తాయని కొందరు భావిస్తుండగా..అటు రైతులు మాత్రం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉపరితల ఆవర్తనం, అకాల వార్షాల కారణంగా రాష్ట్రంలో పిడుగులు పడే ఛాన్స్ ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీల.. పశువుల కాపరులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మరోవైపు సీజన్ కానీ సీజన్‌లో వర్షాలు ఇలా కురిస్తే తర్వాత ఎండ మండిపోతుందని కొంతమంది ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు తగ్గినా తర్వాతి రోజు నుంచే భానుడు ప్రతాపం చూపిస్తాడని భయపడుతున్నారు.



## అకాల వర్షం మొక్కజొన్న పంటకు నష్టం

**బండిఆత్మకూరు, మార్చి 17, ప్రభాతవార్తః** మండలంలో గురువారం అర్థరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు గాలి వాన భీభత్సవం సృష్టించింది.రాత్రి పడిన అకాలవర్షం రైతన్నకు అపార నష్టం కలిగించింది. మండలంలోని బండిఆత్మకూరు తదితర గ్రామాల్లో ఈ అకాలవర్షం వల్ల మొక్కజొన్న పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. ఈదురుగాలులతో పడిన వర్షంతో మండలంలో దాదాపు 100 ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలకొరిగింది. కంకిదశలో ఉన్న మొక్కజొన్న పంట నేలవాలడంతో రైతులకు రూ.25 నుంచి రూ.30 వేల వరకు నష్టం వాటిల్లుతుందని మొక్కజొన్న రైతులు వాపోయారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో చేతికి వచ్చిన ఎర్ర మిరప కలాల్లో అరబెట్టుకోగా తడిసిపోయింది. కొంతమంది రైతులు ఎర్రమిర్చిపై టార్పిలిన్లు వేసి కాపాడుకున్న అధికవర్షం పడడంతో మిర్చితడిసిపోయిందని రైతులు అవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి రైతులను అదుకోవాలని వర్షానికి దెబ్బతిన్న పంటలను, వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు పరిశీలించిన నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేధిక అందజేసి రైతులను అదుకోవాలని రైతులు కోరారు.



**కోవెలకుంట్ల,మార్చి 17,ప్రభాతవార్త :** పండిన పంటల చేతికి వచ్చిందనుకుంటే అమాయకమే అది కళ్లలోకి వచ్చి అక్కడి నుండి మార్కెట్‌కు చేరి అక్కడ వ్యాపారులు సంచిలో పడితే గాని మనకు పంటకు మనకు దక్కిందని చెప్పారు. అందుకేనేమో చేతిలో ముద్ద నోట్లోకి పోయ్యేంత వరకు మనది కాదు అంటేఇదేనోమో మరీ లక్షలు బెట్టుబడి పెట్టి సాగు చేసినన పంటలు కళ్లలోకి వచ్చి పోవడమంటే ఇదేనేమో అలాంటి సంఘటన గురువారము రాత్రి కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో చోటుకు చేసుకోగా కోట్ల విలువ చేసే మిర్చి వరి, మొక్కజొన్న వడగండ్ల వాన పాలు కావడముతో రైతులు లబోదిబో అంటున్నారు. గత రెండు రోజులు తుఫాన్ అనుకూల పవనాలు వీస్తాయని చెబుతుంటే రైతులు అగమేఘాల తమ పంటలను కళ్లాలోకి చేర్చుకోవాలనే తపనతో రెట్టింపు కూలీలు పెట్టి మరీ పంటను కోయిస్తున్నారు. కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లోని కోవెలకుంట్ల దొర్నిపాడు,

## నేలకొరిగి.. వర్షార్పణం..!

ఉయ్యాలవాడ, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు మండలాల్లో రబీలో వరి పంట నార్మల్ ఏరియా 3473హెక్టార్లు గా రైతులు 29904హెక్టార్లలో సాగు చేశారు. అలాగే మొక్క జొన ్న 2307హెక్టార్లఓ సాగు చేశారు. అన్నింటికి మించి మిర్చిని రైతులు విస్తారంగా సాగు చేశారు. గత ఏడాది మిర్చకి మంచి ధర పలుకడముతో ఈ సారి రైతులు ఇతర పంటలు సాగు చేయడము మాని ఏకంగా మిర్చిని విస్తారంగా సాగుచేశారు.ఎకరానికి రూ 30000 వేలనుండి రూ 40000వేల వరకు కౌలు వెచ్చించి మరీ సాగే చేశారు.కౌలు కాక కేవలము రసాయన, క్రిమిసంహారిక మందులు, వ్యవసాయ కూలీలకే ఏకంగా రూ 200000వెచ్చించి సాగు చేశారు. అయితే గతంలో మాదిరగనే ఈసారి కూడా గిట్టుబాటు దర వచ్చిందని సంతోషము అదనపు కూలీలు పెట్టి పండు మిర్చిని కోత కోయించారు. దానికి కొందరు పొలాల్లోనే మరికొందరు వారి నూర్పిడి కల్లాల్లో అరబెట్టారు. ఇలాంటి తరుణంలో ఉన్నటుండ ఇయమ పాశము మాదిరిగా ఒక్క సారిగా ఉరుములు, మెరుపులు, వడగండ్డతో కూడిన కుంభ వర్షము కురిసింది.దీనితో కల్లాల్లో ఉన్న మిర్చి కుప్పలన్ని వర్షము పాలు అయ్యాయి,కుప్పలు మొత్తం చేల ఏరులాగా పారుతున్న వర్షపు నీటిలో కొట్టుకుని పోవడము జరిగింది.వర్షము నీటిలో కొట్టుకుని పోతున్న ....

2లో

# లింగంబోడు గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం - కాటసాని తిరుపాల్‌రెడ్డి

- నూతన శ్రీరాముల ఆలయ నిర్మాణానికి భూమిపూజ
- లింగంబోడు మెట్ట నుండి గ్రామంలోనికి సుమారు రూ.కోటితో తారు రోడ్డు నిర్మాణం చేశాం
- రూ.5లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించాం
- గ్రామంలో పలు కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మించాం
- పొలం రస్తాలను నూతనంగా నిర్మించాం
- గ్రామ ప్రజలు ఐక్యంగా అభివృద్ధికి సహకరించండి



**అవుకు, మార్చి17, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని లింగంబోడు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నూతనంగా శ్రీరాముల ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు కావడం జరిగిందని అందులో భాగంగానే శుక్రవారం అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి లింగంబోడు గ్రామంలో ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు తిరుపాల్‌రెడ్డిని పూలమాలలతో శాలువకప్పి సత్కరించారు. డీఎంఎఫ్ నిధుల ద్వారా నూతనంగా రూ.5లక్షలతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నట్లు త్వరలోనే మినరల్ ప్లాంట్‌ను పూర్తిచేస్తామని ఆయన తెలియజేశారు. లింగంబోడు గ్రామం మెట్ట నుండి గ్రామంలోనికి సుమారు రూ.కోటి నిధులతో తారురోడ్డు నిర్మించి ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా అందుబాటులోకి తేవడం జరిగిందని దీంతో చిన్న వర్షం పడినా కూడా గ్రామానికి రావాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఆ సమస్యను బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలుసుకుని తారురోడ్డు నిర్మాణం చేసి సమస్య పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా గ్రామంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందని డ్రైనేజీ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. రైతులు పొలాలకు వెళ్లే పొలం రస్తాను కూడా నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని గ్రామపెద్దలు, ప్రజలందరూ ఐక్యంగా ఉంటేనే గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. లింగంబోడు గ్రామం పలు గ్రామాలకు ఆదర్శమని ఆయన తెలియజేశారు. మూడు నెలల్లో ఆలయ నిర్మాణంతోపాటు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను కూడా పూర్తిచేయాలని ప్రారంభోత్సవానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితోపాటు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కూడా హాజరవుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలకు తిమ్మారెడ్డి, మద్దిలేటిస్వామి, పుల్లారెడ్డి, కేశాలు, బ్రహ్మయ్య, నంజీవుడు, బాలన్న, వుల్లయ్యలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమే గిరిజన విద్యార్థులు అసుపత్రి పాలు

- బిజెవైఎం జిల్లా అధ్యక్షులు



**నంద్యాల హాస్పటల్, మార్చి 17, ప్రభాతవార్తః** అధికారుల నిర్లక్ష్యానికి గిరిజన విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారని పర్యవేక్షణ లోపమే వీటికి కారణమంటూ బిజెవైఎం జిల్లా అధ్యక్షులు ఎం చైతన్యకుమార్ పేర్కొన్నారు. శు క్రవారం పాణ్యంమండలం నెరవాడ గ్రామంలోని ఏపీ గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురైన వారిని పరమార్శించారు. వారి తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని కల్పించారు. బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి డా.బైరెడ్డి శబరి అదేశాల మేరకు ఈ ఆసుపత్రిలోని విద్యార్థులను పరమార్శించారు. ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాలన్నారు. గురుకుల పాఠశాలలో చాలరోజులుగా నిల్వ ఉన్నటువంటి స్నాక్స్ తినడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ప్రిన్సిపాల్, వార్డన్‌ల నిర్లక్ష్యం కారణంగానే ఆహారం కలుషితం అయిందన్నారు. గురుకుల పాఠశాలలో పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టరు, ఐటిడిఏ పిడి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో బిజెవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేలకొరిగి వర్షార్పణం..

**తరువాయి..** మిరపకాయలను కాపాడుకుందామనుకుంటే రాళ్లతో కొట్టినట్లు వండగండ్లు పడుతుండటము రైతులు చేసేది లేక ఏరక చూస్తు ఉండాల్సిన పరిస్థితి ఏర్పాడింది, అలాగే ఇంకా పొల్లో కోతమ కోయని పండు మిర్చి పరిస్థితి చాలా దారుణంగా మారింది, పొల్లో ఎటు చేసిన చేల ఏరులాగా నీరు పారుతూ మిర్చి మొక్కల పైకి కూడా నీరు పారింది. అలాగే వడగండ్ల దెబ్బకు మొత్తం పండు మిర్చి బురద పాలు కావడము జరిగింది. దీనితో బట్టి చూస్తే మనకు అర్థము అయ్యేది ఒక్కటి నోటిలోకి వెళ్లే వరకు మనది కాదని అర్థము. అలాగే మొక్క జొన్న పరిస్థితి కూడా ఇదే చేతికి వచ్చే సమయంలో వడగండ్ల దెబ్బకు మొత్తం కంకులన్నీ నేలకు పడి గుగిళ్లుగా మరాయని రైతు అంటున్నారు. అలాగే వరి పరిస్థితి మరీ దారణంగా మారింది. మొత్తం మీద వడగండ్ల వాన రైతుల కళ్లిలను మిగిల్చిందని చెప్పారు. ఈ అకాలం వడగండ్ల వాన దెబ్బకు సబ్‌డివిజన్‌లో మొత్తం విద్యుత్ కనెక్షన్‌లు పూర్తి దెబ్బతిన్నాయి. దీనితో గురువారము రాత్రి అంతా ప్రజలు జాగారము చేశారు. విద్యుత్ సరఫరా శుక్రవారము సాయంత్రము 4గంటల వరకు సరిచేయక పోవడముతో రాత్రి దోమల దెబ్బ, ఉదయానే చివరకు తాగు నీటి కొరకు కూడా ప్రజలు నానా బాదలు పడ్డారు సాయంత్రము శుక్రవారము సాయంత్రము 4.30నిమిషాలకు విద్యుత్ అదికారులు కరెంటును పునరుద్ధించడము ప్రజలు ఏపిరి పీల్చుకున్నారు.

## చెస్ క్రీడల పట్ల యువత అసక్తి పెంచుకోవాలి

**నంద్యాల టెక్కె, మార్చి 17, ప్రభాతవార్తః** విద్యార్థులు చదువుతో పాటు చెస్ క్రీడను అడటం వల్ల వారిలో జ్ఞాపక శక్తితో పాటు జీవితంలో అటుపోట్ల విషయాలను కూడ తెలుసుకోవచ్చని చెస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని విద్యార్థులకు రాష్ట్రస్థాయి చెస్‌టోర్నమెంట్‌కు జిల్లా క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహించారు. రోటరీ మాజీ గవర్నర్ కందుకూరి శ్రీరామమూర్తి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగం 6వ శతాబ్దంలో గుప్తుల కాలంలో భారతదేశంలోనే ఆట మొదలైందన్నారు. ఏపీ నుంచి హరికృష్ణ, కోనేరు హంపి, ద్రోణవల్లి హరికలు అంతర్జాతీయస్థాయిలో రాణించడం వల్ల చెస్ క్రీడల పట్ల యువతలో అసక్తిని పెంచిందన్నారు. చెస్ క్రీడలకు రోటరీ క్లబ్ సహకారం అందిస్తుందన్నారు. ఈక్రీడల్లో 150 మంది చెస్ క్రీడాకారులు జిల్లా వ్యాప్తంగా హాజరయ్యారు. సమావేశంలో రోటరీ కార్యదర్శి ఎన్‌సి మోహన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, ఇమామ్, టోర్నమెంటు డైరెక్టరు సుజాతలు పాల్గొన్నారు.

## బిసి బాలుర హాస్టల్‌కు చార్జింగ్ లైట్ విరాళం

**డోన్, మార్చి17, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని బిసి బాలుర హాస్టల్‌కు దాదాపు రూ.3వేల విలువ గల చార్జింగ్ లైట్‌ను శుక్రవారం ఇన్నర్‌వీల్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా చిన్నారి నవీన్‌కుమార్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఇన్నర్‌వీల్ కమిటీ వైస్‌ప్రెసిడెంట్ శాలిని మాట్లాడుతూ యం.నాగభూషణ్‌రెడ్డి తన కుమారుడు నవీన్‌కుమార్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమాన్ని తమ చేతుల మీదుగా చేయించడం శుభపరిణామం అన్నారు. ఆయనకు, చిన్నారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ కమిటీ కార్యవర్గసభ్యులు శైలజ, కె.పద్మ, జామి, అనసూయ, వార్డెన్ మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు పేదలకు ఇవ్వాలి

- ఆర్టీఐ చట్టం మేరకు 1వ తరగతిలో ఫ్రీ సీట్లు : డిఇఓ



**నంద్యాల విద్య, మార్చి 17, ప్రభాతవార్తః** జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సిబిఎస్‌ఇ, స్టేట్ సిలబస్, ఐసిఎస్‌ఇ, ఐబి బోధన జరిగే పాఠశాలల్లోని యజమాన్యాలకు 1వ తరగతిలో ప్రవేశం పొందడానికి 25 శాతం సీట్లు బలహీనవర్గాల పిల్లలకు అందించాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్ ప్రత్యేక ఉత్తర్వులు జారీచేశారని జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ తెలిపారు. గతంలో ప్రకటించిన మాదిరిగా ఈసంవత్సరం దరఖాస్తుకు గడువు పొడిగించారని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు జీఓ ఎంఎస్ నం.24 మేరకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో సీట్లు కేటాయించాలి. విద్యాహక్కు చట్టం 12 (1) (సి) కింద సీట్లు కేటాయించాలి. ప్రైవేట్ పాఠశాలల్లో చేర్చుడానికి అసక్తిగల తల్లిదండ్రులు వారి పిల్లల వివరాలను సిఎస్‌సి వెబ్‌సైట్ నందు రిజిస్టర్ చేసుకోవడానికి మార్చి 22 నుంచి ఏప్రిల్ 10వ తేది వరకు సవరించడమైందన్నారు. ఈనెల 19వ తేది వరకు ప్రైవేట్ స్కూల్స్ గుర్తించాలి. ఈనెల 22 నుంచి జనవరి 10వ తేది వరకు విద్యార్థులు సిఎస్‌సి వెబ్‌సైట్ నుండు రిజిస్ట్రేషన్‌చేసుకోవాలని 13 ఏప్రిల్ నుంచి 17 వరకు అర్హత గల విద్యార్థుల జాబితాను రూపొందించాలి. ఏప్రిల్ 18వ తేదిన లాటరీ పద్దతిలో మొదటిసారి ఎంపికచేసుకోవాలి. లాటరీ పద్దతిలో ఎన్నికైన విద్యార్థులకు ఏప్రిల్ 19 నుంచి 25 వరకు వారు అయా పాఠశాలల్లో అడ్మిషన్‌కు అంగీకారం తెలపాలి. అభ్యర్థులు రానియెడల ఏప్రిల్ 25న రెండవ సారి లాటరీ పద్దతిలో ఎంపిక చేసుకోవాలి. వారికి మే1వ తేది నుంచి 5 లోపల వారు అయా పాఠశాలల్లో చేరేందుకు అడ్మిషన్ తీసుకోవాలి. పేద ప్రజలు బడుగు బలహీనవర్గాలు, ఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఇంటర్ పరీక్షల్లో ఒకరు డీబార్ -1297 మంది గైర్హాజరు

**నంద్యాల విద్య, మార్చి 17, ప్రభాతవార్తః** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఒక విద్యార్థి డీబార్ అయినట్లు 1297 మంది పరీక్షకు గైర్హాజరయినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 124 పరీక్ష కేంద్రాల్లో 36,768 మంది పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా అందులో 35,471 మంది పరీక్షకు హాజరయ్యారు. జనరల్ ఒకేషనల్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసగికి చెందిన ఓ విద్యార్థి డీబార్ అయ్యారు. మూడు పరీక్ష కేంద్రాలను ఆర్ఐఓ, 10 డివిఇఓలు, 5 హెచ్‌పిసిలు, 6 డిఇసి, 29 ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలు, 12 సిట్టింగ్‌స్క్వాడ్ బృందాలు, 29 కస్టోడియన్ సిబ్బంది పరీక్ష కేంద్రాలను అకస్మికంగా తనిఖీలు చేశారు. సమావేశంలో డివిఇఓ సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటలపై రైతులు ఆసక్తి చూపాలి




**గోనెగండ్ల మార్చి 17 ప్రభాతవార్త :** రైతులు ఆర్థికంగా ఎదగాలంటే పండ్ల తోటలపై ఆసక్తి చూపాలని డ్వామా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గోనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. గతకొన్ని రోజులుగా కాలువ పూడిక తీత, కుంటల పూడిక తీత పనులు జరుగుతున్నాయి. వాటిని పరిశీలించి ఈ పనులకు రోజుకు ఎంత మంది కూలీలు హాజరవుతున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చేపడుతున్న పనులకు ఉపాధి కూలీలు హాజరవాలని కోరారు. వలసల నివారణ కోసం ప్రతి గ్రామంలో ఉపాధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రతి కూలీ బ్యాంక్ అకౌంట్ బుక్కుకు ఆధార్‌కార్డు, జాబ్‌కార్డు లింక్ చేసుకోవాలన్నారు. ప్రతి రోజు ప్రతి ఉపాధి కూలీకి రూ.257 కూలీ పడేలా పని చేయాలని సూచించారు. రైతులు పండ్ల తోటల పట్ల ఆసక్తిచూపాలని మామిడి, మునగ తదితర పంటలు సాగు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏపీవో, ఈసీ ఉస్మాన్‌భాష, ఉమామహేశ్వరమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## గేట్‌పరీక్షల్లో ఆత్మకూరు విద్యార్థిప్రతిభ

**ఆత్మకూరు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త :** గ్రాడ్యుయేట్ అప్‌ట్యూడ్ టెస్ట్ (గేట్)పరీక్షల్లో ఆత్మకూరు పట్టణానికి చెందిన గరుడాద్రి వశిష్ట ఉత్తమ ప్రతిభకనభరిచి 163వ ర్యాంక్ సాధించారు. డిపాల్ స్కూల్‌లోపదవ తరగతి వరకువిద్యను అభ్యసించిన గరుడాద్రి వశిష్ట ప్రతిభ అవార్డును గెలుచుకొన్నారు. ఇంటర్మీడియట్‌విద్యను నారాయణ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన గరుడాద్రి వశిష్ట రాష్ట్రస్థాయిలో రెండవర్యాంక్ సాధించారు. తిరుపతి ఎస్‌వి యూనివర్సిటిలో బిటెక్ పూర్తి చేసుకొన్న గరుడాద్రి వశిష్ట దేశవ్యాప్తంగా జరిగిన గేట్‌పరీక్షల్లో 163వ ర్యాంక్‌సాధించారు. గరుడాద్రి వశిష్ట ఉత్తమప్రతిభపట్లతల్లిదండ్రులు, పట్టణప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

- జిల్లావైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్.బి.రామగిడ్డయ్య



**వెల్దుర్తి, మార్చి17, ప్రభాతవార్త :** ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లావైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్.బి.రామగిడ్డయ్య అన్నారు. వెల్దుర్తి, ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని సచివాలయం-1,3 పరిధిలో ఆర్‌బికె-3లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపికి వచ్చిన రోగులకు రక్తపరీక్షలు, మందులను పంపిణీ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. మధ్యాహ్న సమయంలో ఆరోగ్యశ్రీ శస్త్రచికిత్స చేయించుకున్న రోగుల వద్దకు వెళ్లి వారికి అవసరమైన వైద్య సేవలు అందించి తగు మందులు ఇవ్వాలని సూచించారు. ఓపికి వచ్చిన రోగులతో ఆరోగ్యకార్యకర్త, ఆశాకార్యకర్త ముందుగా మాట్లాడి వారి ఆరోగ్యపరిస్థితిని ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్‌కు తెలియజేయాలన్నారు. (ఎఫ్ఆర్‌యస్) అటెండెన్స్ తప్పనిసరిగా పాటించాలని ఆయన ఆదేశించారు. ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటున్న గర్భవతులను ఒక వారం ముందుగా ప్రభుత్వఆసుపత్రిలో చేర్పించి సుఖప్రసవం అయ్యేలా చూడాల్సిన బాధ్యత ఆరోగ్య.ఆశాకార్యకర్తలపై ఉందన్నారు. రికార్డులు తనిఖీ చేసి మీకు ఇచ్చినటువంటి టార్గెట్స్ పూర్తిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి, ఉలిందకొండ పిహెచ్‌సిల డాక్టర్లు, ఆరోగ్యపర్యవేక్షకులు, వైద్యఆరోగ్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## సూదేపల్లిలో బీరప్పస్వామి విగ్రహప్రతిష్ట



**వెల్దుర్తి, మార్చి17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సూదేపల్లి గ్రామంలో ఈనెల 15 నుంచి నిర్వహిస్తున్న బీరప్పస్వామి విగ్రహప్రతిష్ట పూజలు శుక్రవారం ముగిశాయి. గ్రామపెద్దలు, భక్తబృందం, ప్రజలంతా కలిసి మెలిసి ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేశారు. గ్రామపెద్దలు సూదేపల్లి శరభారెడ్డి ఆహ్వానం మేరకు వెల్దుర్తి మండల సచివాలయం, గృహసారథుల మండల కన్వీనర్ సమీర్‌కుమార్‌రెడ్డి, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, నర్సాపురం క్రిష్టారెడ్డి, తదితరులు హాజరై బీరప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులందరికి నిర్వాహకులు అన్నదానం ఏర్పాటుచేశారు.

## సమాజ హితం కోసమే జర్నలిస్టుల ఆరాటం

- ఘనంగా ఎపియూడబ్ల్యూజే తాలుకా మహసభలు



**ఎమ్మిగనూరు, మార్చి 17 ప్రభాతవార్త:** సమాజ హితం కోసమే జర్నలిస్టులు నిరంతరం పనిచేస్తున్నారని మంత్రాలయం టిడిపి ఇంచార్జీ తిక్కారెడ్డి, ఎమ్మిగనూరు వైసిపి నేత, వీరశైవ లింగాయత్ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రగౌడ్, మల్లెల గ్రూప్ డైరెక్టర్ మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, ప్రముఖ వైద్యులు మాలకొండయ్య, హేమంత్ కుమార్‌లు అన్నారు. శుక్రవారం ఉదయం ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపం ఎమ్మిగనూరు తాలుక ఎపియూడబ్ల్యూజే మహసభలు ఘనంగా జరిగాయి. ముందుగా తహశీల్దార్ కార్యాలయం నుండి ఎపియూడబ్ల్యూజే తో ముద్రించిన టీషర్ట్స్, టోపిలు ధరించి పట్టణ ప్రధాన కూడలిలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. జెండాను తాలుక గౌరవ అధ్యక్షులు వడ్డె బజారప్ప ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమ సారథి ఎపియూడబ్ల్యూజేకు ఎవరు సాటి లేరని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప , కె.నాగరాజు, ఎపియూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షులు సుబ్బారావు, గౌరవ సలహదారులు కృష్ణ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్, జిల్లా ప్రదాన కార్యదర్శి శ్రీనివాస గౌడ్‌లు అన్నారు. అక్రిడేషన్స్, ఇంటి స్థలాలు కోసం పోరాటం చేసిందన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్ నాగేషప్ప, టిడిపి నాయకులు దయాసాగర్, కదిరికోట ఆదెన్న, సిపిఐ రంగన్న, సిపిఎం రాముడు, ఐఎఫ్‌టియూ రాజు, ప్రసాద్, ఏసేబు, ఎపియూడబ్ల్యూజే నాయకులు హేమంత్ కుమార్, దేవేంద్ర రెడ్డి, భీమన్న, జాలవాడి బాష, ఆశ్రాఫ్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మిగనూరు తాలుకా, పట్టణ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మిగనూరు తాలుకా అధ్యక్షుడు బి.శ్రీనివాస నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వి,రామకృష్ణ(వార్త)) గౌరవ అధ్యక్షులుగా వి.బజారప్ప, న్యాయ సలహదారుడుగా ఖురేషి ఆశ్రాఫ్, ఉపాధ్యక్షులుగా శివ, ముగతి సోమన్నలతో పాటు మరో కొంతమందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## వైసీపీ కార్యకర్తల మృతికి కాటసాని తిరుపాల్‌రెడ్డి సంతాపం



**బనగానపల్లె, మార్చి17, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పెద్దరాజుపాలెం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త ఈరం మద్దిలేటిస్వామి గుండెపోటుతో అకాల మరణం చెందారు. అదే విధంగా మండలంలోని పసుపల గ్రామానికి చెందిన గోనవరం సుబ్బరాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి శుక్రవారం ఆయా గ్రామాల్లోని వారి నివాసాల వద్దకు వెళ్లి వారి భౌతికకాయాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆయా కుటుంబ సభ్యులకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని కాటసాని తిరుపాల్‌రెడ్డి వారికి భరోసానిచ్చిరు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండడంతో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరుకాలేకపోయారని ఆయన సోదరుడు కాటసాని తిరుపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, బనగానపల్లె మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు పసుపల జనార్దన్‌రెడ్డి, పసుపల గ్రామ సర్పంచ్ మోహన్‌బాబు, రంగస్వామి, మూల చిన్నకొండయ్య, మధుసూదన్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారిశాలలో సామూహిక గజగౌరి వ్రతం



**బనగానపల్లెరూరల్, మార్చి17, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం ఉదయం మొట్టమొదటిసారిగా సామూహిక గజగౌరి వ్రత పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు. బనగానపల్లె పట్టణ ఆర్యవైశ్య, ఆర్యవైశ్య మహిళా, యువజన ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో పెద్దఎత్తున ఆర్యవైశ్య మహిళలు ఈ వ్రత పూజల్లో పాల్గొన్నారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఈ వ్రత పూజ మధ్యాహ్నం 1గంటకు ముగిసింది. మహిళలు మాత్రమే ఆచరించే ఈ వ్రత పూజ వలన ఆయా వ్రతంలో పాల్గొనే మహిళల కుటుంబంలో వంశాభివృద్ధి, ఆర్థికపరమైన వృద్ధి, రాజయోగం కలుగుతుందని అమ్మవారిశాల పురోహితులు రుద్రానంద చక్రవర్తి, విష్ణుమోహన రంగనాథులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు బండారు లలిత, ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షురాలు నూకల వాసంతి, నూకల నిర్మల, ఇల్లూరు విజయశాంతి, కేతేపల్లి లక్ష్మి, వేముల శోభాదేవి, ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు పసుపల సుబ్బసత్యనారాయణ, అధ్యక్షులు కేతేపల్లి శివచంద్రయ్య, ట్రెజరర్ కాసుల జంగంశెట్టి, నూకల వెంకటసుబ్బయ్య, ఎం.భరతుడు, వేముల మురళీ, గుండా రవికుమార్, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పొలాలకు హద్దు రాళ్లు ఏర్పాటు



**తుగ్గలి, మార్చి 17, ప్రభాతవార్త:** సమగ్ర భూసర్వే చేసిన తర్వాత రైతుల పొలాలకు హద్దులు చూపి హద్దురాళ్లను నాటారు. శుక్రవారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామపంచాయ తీలోని లింగనేని దొడ్డి గ్రామంలో డివిజనల్ సర్వేర్ భాస్కర్, మండల సర్వేయర్ గాదిలింగప్పలు తమ సిబ్బందితో కలిసి భూమి పూజ చేసి రైతులు ఎవరి హద్దులు వారికి చూపించి రాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ కృష్ణ నాయక్, విఆర్ఓ రాజునాయక్, లింగనేని దొడ్డి వైసిపి నాయకులు రామాంజనేయులు, గిడ్డయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## భూమాతను కాపాడుకుందాం..



**మద్దికెర, మార్చి 17, ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయం చేసి భూమాతను కాపాడుకుందామని పంచాయతీ సెక్రటరీ వన్నూరప్ప, విఏఏ సుజాతలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హంప గ్రామంలో పిఎండిఎస్ పద్దతిలో నవధాన్యాలపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు కూడా 30రకాల విత్తనాలతో తన పొలంలో పిఎండిఎస్ వేయాలని గ్రామంలోని రైతులకు వారి యొక్క పొలాల్లో పిఎండిఎస్ వేసి 365రోజులు పచ్చదనం ఉంచాలని వివరించారు. ప్రతి ఒక్కరి ఇంటి దగ్గర కిచెన్ గార్డెన్ తప్పనిసరిగా వేసుకుని ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించుకుని తినాలన్నారు. ప్రకృతి వ్యవసాయం గురించి విత్తనాలు నాణ్యత గురించి మరియు ఆరోగ్య స్థితిగతుల గురించి కూడా చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం వల్ల మనమందరం ఆరోగ్యంగా ఉండగలుగుతామన్నారు. విత్తన గుళికలు చేయడం వల్ల మొలక శాతాన్ని పెంచవచ్చన్నారు. ఇలా చేయడం ద్వారా రసాయన ఎరువులకు అయ్యే ఖర్చులను తగ్గించుకోవచ్చని రైతులు, పాఠశాల విద్యార్థులకు తెలిపారు. అనంతరం విత్తన గుళికలు ఎలా తయారు చేయాలి అని చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీడ్ ఫార్మర్ మఠం మల్లికార్జునస్వామి, ఐసిఆర్‌పిలు ఉమాదేవి, సలీమాబీ, ప్రసాద్, భీమరాజు, రామకృష్ణ, విద్యార్థులు గ్రామరైతులు పాల్గొన్నారు.

## దేవర ఉత్సవాల్లో పాల్గొన్న తెదేపా నాయకులు



**హొళగుంద, మార్చి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో జరుగుతున్న మారెమ్మ అవ్వ , సుంకులమ్మ అవ్వల దేవర ఉత్సవాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు రఘుప్రసాద్‌రెడ్డి, టిడిపి యూత్ ఐకాన్ విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ తిప్పయ్య, శేషగిరిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి గ్రామ తెదేపా నాయకులు నరసప్ప, పంపాపతి, మల్లికార్జున, వీరేష్, మల్లయ్య పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మారెమ్మ అవ్వ, సుంకులమ్మ అవ్వలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తెదేపా నాయకులు ఏర్పాటు చేసిన విందు భోజనాన్ని ఆరగించారు. తాలుక స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్న టిడిపి కార్యకర్తలు, నందమూరి అభిమానులు, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐటిడిపి యూత్, అలాగే టిడిపి అనుబంధ సంఘాలు, కోట్ల సుజాతమ్మ అభిమానులు దేవర ఉత్సవాల్లో భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈరన్న, గోపాల్, గజ్జహళ్లి నబీరసూల్, లక్ష్మన్న, వీరేంద్ర, కృష్ణ, రాఘవేంద్ర, మాణిక్య, రంగ, శీను, లక్ష్మన్న, సిద్దప్ప, నీలకంఠ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి విరాళం



**హొళగుంద, మార్చి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెరణికి తాండ గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి ఎల్లార్తి దర్గా నిర్వాహకులు మల్లికార్జున రూ.20వేలు విరాళం అందచేశారు. శుక్రవారం నెరణికి గ్రామ పెద్దలకు రూ.20వేలు విరాళం అందచేసి ఆయన మాట్లాడుతూ నెరణికి గ్రామస్తులు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి విరాళం అందించాలని కోరడంతో తనవంతు సహాయంగా రూ.20వేలు అందచేసినట్లు తెలిపారు. దేవాలయాలు, పేదప్రజలకు తనవంతు సహాయంగా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నెరణికి గ్రామస్తులు ఎల్లార్తి దర్గా నిర్వాహకులు మల్లికార్జునకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెరణికి గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంకెల గారడితో ప్రజలను మోసం చేసిన రాష్ట్ర బడ్జెట్

**మద్దికెర, మార్చి 17, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ నందు ప్రజాప్రతినిధులకు ఆదాయాన్ని చేకూర్చే సంక్షేమానికి పెద్దపీఠ వేయడం విద్య పేరుతో వైద్యం పేరుతో మహిళల సాధికారత పేరుతో ప్రజలను మభ్యపెట్టే విధంగా బడ్జెట్ ఉందని, ప్రజలను బద్ధకస్తులను చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని తెలుగు యువత నాయకుడు చంద్రశేఖర్‌గౌడ్ శుక్రవారం ఖండించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో చాలా గ్రామాలకు తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్య సమస్యలతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు చూపడంలో, వలసల విషయాలైతేనేమీ వీటన్నింటినీ పట్టించుకోకుండ బడ్జెట్‌లో వీటిని నిర్లక్ష్యం చేస్తూ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.



## సుండిపెంటలో పకడ్బందిగా ఇంటర్ పరీక్షలు



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి17, ప్రభాతవార్త:** శ్రీశైలంప్రాజెక్టు కాలనీ సుండిపెంట జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ పరీక్షలు పకడ్బందిగా నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రమంలోనే పరీక్ష కేంద్రాల వద్ద శ్రీశైలం టుటౌన్ ఎస్.ఐ గంగయ్య ఆద్వర్యంలో పోలిస్ బందోబస్తు నిర్వహించడం జరిగింది. పరీక్ష కేంద్రాల సమీపంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా పోలిసులు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ .గంగయ్య మాట్లడుతూ విధ్యార్థులు మంచి వాతవరణంలో పరిక్షలు రాసేందుకు కాలేజి యాజమాన్యం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా కళాశాల అవరణంలోకి, సమీపప్రాంతాలకు ఎవ్వరు రాకుండా భద్రత పరమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పరీక్షల నిర్వహణా విధుల్లో తమ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, కానిస్టేబుల్ నాను నాయక్, మరియు సచివాలయం మహిళ పోలిసులు పరీక్ష కే ంద్రాల వద్ద విధులు నిర్వర్తించడం జరుగుతుందని తెలిపారు.

## రైతుల భూముల్లో సర్వేరాళ్ళు పాతిన అధికారులు



**పరమాన్‌దొడ్డి(మంత్రాలయం), మార్చి 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి గ్రామంలోని రైతులకు చెందిన భూముల్లో మండల రెవిన్యూ అధికారులు శుక్రవారం సర్వేరాళ్ళు పాతారు. ఈ సందర్భంగా మండల తహశిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష పథకంలో భాగంగా రీ-సర్వే చేసుకున్న రైతుల భూముల్లో ఈ ప్రభుత్వ రాళ్ళను పాతినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అర్హులైన రైతులకు పొలం పాస్‌బుక్‌లను అందజేశారు. డిటి సరస్వతి, మం డల సర్వేయర్ వాహిద్, విఆర్‌ఓ రాజు, గ్రామ సర్వేయర్లు హరి, తిమ్మేష్, శిరీషాతదితరులు పాల్గొన్నారు.

## 25న పంచాయతీ వేలంపాటలు



**హొళగుంద, మార్చి 17, ప్రభాతవార్త :** ఈ నెల 25వ తేదీన మండల కేంద్రమైన హొళగుందలో పంచాయతీ వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ చలవాది రంగమ్మ, ఉప సర్పంచ్ మీనాక్షమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ ఆదోని డివిజనల్ పంచాయతీ అధికారి నూర్జహాన్ ఉత్తర్వుల మేరకు హొళగుంద గ్రామ పంచాయతీలో 2023-24కు సంబంధించి 5హోటళ్లు, ఒక కమేళ, వారపు సంత మార్కెట్, బస్టాండ్, సుజల ప్రవంతిలకు వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంపాట పాడేవారు ఒక హోటళ్లకు రూ.1లక్ష, బస్టాండ్‌కు రూ.1లక్ష, వారపు సంతకు రూ.1లక్ష, సుజల ప్రవంతికి రూ.50వేలు, కమేళకి రూ.10వేలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలని తెలియజేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి పైన తెలిపిన ప్రతి ఫలమిచ్చెడి సాహస కార్యములు 20023-24సంుకు వేలం వేయుటకు స్థలం, తేదీని నిర్ణయించి ఈ కార్యాలయంతో పాటు హొళగుంద గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు మండల విస్తీర్ణ అధికారి, పంచాయతీ రాజ్ వారు తెలియజేస్తూ వేలం జరిగిన పిదప వేలం వివరాలు ఈ కార్యాలయానికి తెలియజేయవలసిందిగా ఆదేశించడమైనది. గ్రామ పంచాయతీ నోటీసులో పేర్కొనబడిన మొత్తాన్ని సెక్రటరీ డిపాజిట్‌గా చెయ్యని లేక లోగడ తీసుకోబడిన కౌలుకు సంబంధించి పంచాయతీ బకాయిలు ఉన్న ఏ వ్యక్తిని పాటలో పాల్గొనుటకు అనుమతించబడదని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. వేలం మొత్తం ఏకకాలంలో కౌలుదారు నుండి వసూలు చేయాలని కౌలుదారు కౌలు మొత్తం 3శాతం విలువ గల దస్తావేజు కొనుగోలు చేసి సంబంధిత రిజిస్టర్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ పేరున రిజిస్టర్ చేయబడాలన్నారు. మరిన్ని వివరాల కొరకు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలన్నారు.

## "అన్నదాతను నిండా ముంచిన అగ్ని ప్రమాదం .."

:- విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అరటి పంట దగ్ధం ..



**మధనంతపురం(కొలిమిగుండ్ల), మార్చి 17, ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టించి పండించిన అన్నదాతను అగ్ని ప్రమాదం నిలువునా ముంచేసింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అరటి పంట దగ్ధం కావడంతో అన్నదాత లబోదిబో మంటున్నాడు. వివరాల్లోకి వెళితే మండలంలోని మధనంతపురం గ్రామానికి చెందిన రైతు నంద్యాల గంగయ్య ఎకరం విస్తీర్ణంలో సాగు చేసిన అరటి పంట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చేలరేగి, చేతి కందిన అరటి దిగుబడి కాలిపోయింది. దీంతో సుమారు రూ.2లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. మంటలు అదుపు చేయడానికి రైతులు ప్రయత్నించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయినట్లు బాధిత రైతు వాపోయాడు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, ఆదుకోవాలని కోరారు.

## నూతన ఎమ్మెల్సీగా గెలుపొందిన మధుసూదన్‌కు ఘన సన్మానం



**తుగ్గలి, మార్చి 17, ప్రభాతవార్త :** వైసిపి పార్టీ బలపరిచిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి డాక్టర్ మధుసూదన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల సచివాలయ మండల కన్వీనర్ శభాష్‌పురం హనుమంతు, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గుంతదేవి, జొన్నగిరి సచివాలయ కన్వీనర్ గుంత రఘులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలుసుకుని వారు ఎమ్మెల్సీగా గెలుపొందిన మధుసూదన్‌కు శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మధుసూదన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం హర్షించదగ్గ విషయమన్నారు. నూతన ఎమ్మెల్సీగా డాక్టర్ మధుసూదన్ గెలుపునకు సహకారం అందించిన వైసిపి నాయకులు, కార్యక ర్తలకు జగనన్న అభిమానులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వాలంటరీ మనోహర్‌తో పాటు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రబీ పంట నమోదులో పేర్లను పరిశీలించుకోవాలి



**బేతంచెర్ల, మార్చి17, ప్రభాతవార్త:** రబీ సీజన్‌లో రైతులు వేసిన పంటల వివరాలను రైతు భరోసా కేంద్రాల్లో ఉంచడం జరిగిందని వాటిలో రైతులు తప్పొప్పులను పరిశీలించుకోవాలని మండల వ్యవసాయాధికారి కిరణ్ కుమార్ శుక్రవారం రైతులను కోరారు. గోరుమానుకొండ మరియు కొత్తపల్లె గ్రామాల్లో ని రైతు భరోసా కేం ద్రాల్లో అగ్రికల్చర్ అసిస్టెంట్లు సురేష్, రవితేజలు పంట నమోదు జాబితాలను ప్రదర్శించారని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల్లోని రైతులు వారి వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకుని అవసరమైతే వ్యవసాయశాఖ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## నంద్యాల్లో అకతాయిల హాల్‌చల్ -అకతాయికి దేహశుద్ది



**నంద్యాల క్రైం, మార్చి 17, ప్రభాతవార్త:** నంద్యాల్లో ఆకతాయిలు హాల్‌చల్ చేస్తున్నారు. ప్రధానంగా పట్టణంలో ప్రైవేట్ కళాశాలల దగ్గర ఆకతాయిలు హాల్‌చల్ చేస్తున్నారు. కళాశాలల ముందు ఉంటు విద్యార్థినిలకు బీట్‌లు వేయడం మరి వేధింపులకు గురవుతున్నారు. తాజాగా పట ్టణంలోని సాయిబాబానగర్ పరిధిలో ఒక అకతాయికి స్థానిక ప్రజలు దేహశుద్ది చేశారు. ఇంటర్ పరీక్ష ముగించుకొని ఇంటికి వెళ ్తున్న విద్యార్థినిపై అకతాయి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈతంతూ కళాశాలల మందే జరుగుతుంది. కిటకిటలాడే కళాశాలల్లో ఈవ్యవహారం అతిగా సాగుతుంది. విద్యార్థినిలను వేధిస్తున ్నట్లు తెలిసినప్పటికి కళాశాల యాజమాన్యాలు మందలించకపోవడం లేదు. విద్యార్థినిలపై అకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తించడం కోకోళ్ళలు. అకతాయి ప్రవర్తనపై విద్యార్థిని తల్లిదండ్రులు అతనికి దేహశుద్ది చేస్తుండగా అదే మార్గంలో వెళ్తున్న ప్రొబిషన్ ఎక్సైజ్ సిఐ నాగమణి చూసి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిసింది.

## ఫారెస్టు అధికారులకు ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమం



**మహానంది, మార్చి 17, ప్రభాతవార్త:** మహానంది పర్యావరణ విజ్ఞాన కేంద్రం నందు ఆంధ్రప్రదేశ్ ఫారెస్టుశాఖ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నంద్యాల జిల్లా కలెక్టరు, రెడ్‌క్రాస్ ప్రసిడెంట్ డా.మనజీర్ జిలాని సామూన్ అదేశాల మేరకు జిల్లా అటవీశాఖ అధికారి వినిత్‌కుమార్ పర్యవేక్షణలో ప్రథమచికిత్స పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రథమ చికిత్స శిక్షకులు డా.చంద్రశేఖర్, నంద్యాల రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రథమ చికిత్స అనేది రోగికి ఎక్కడ అవసరమైతే అక్కడ తక్షణం చేయాల్సి ఉంటుందని కావున ప్రతి ఒక్కరు ప్రథమ చికిత్స గురించి తెలుసుకోవాలన్నారు. ప్రధానంగా అటవీశాఖలో విధులు నిర్వహించే ఉద్యోగులు జంతువులు దాడిచేస్తే క్రిమి కీటకాలకు గురైతే ప్రమాదంలో ఏదైనా రక్తస్రావం జరిగినప్పు డు శ్వాస అడనప్పుడు కార్డియాకారెస్టు, సిపిఆర్ గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పూర్తిగా వివరించడం జరిగిందన్నారు. వారికి బొమ్మద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రొజెక్టర్ ద్వారా కొన్ని ముఖ్యమైన అంశా లను నేర్పడం జరిగిందన్నారు. ఎఫ్ఆర్ఓలు శివన్న, ఈశ్వరయ్య, శ్రీపతినాయు డు, త్రీనాథ్‌రెడ్డి, బిర్వో సుబ ్రయ్య, ఎఫ్‌బిఓ ప్రతాప్, ఫారెస్టుశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వన్‌టైం సెటిల్మెంట్ కింద 2022-23 అస్తిపన్నుపై వడ్డీమాఫీ

**కర్నూలు మున్సిపల్, మార్చి 17, ప్రభాతవార్త:** కర్నూలు నగర ప్రజల అస్తిపన్ను చెల్లింపుదారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వన్‌టైం సెటిల్మెంట్ కింద 2022-23 వరకు ఉన్న అస్తిపన్నుపై వడ్డీని మాఫిచేస్తు అదేశాలు జారీ చేసియున్నారు. అస్తిపన్ను బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే బకాయి ఉన్న అస్తిపన్ను చెల్లించాల్సిందిగా కోరారు. ఈఅవకాశం మార్చి 31 మాత్రమే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా నగర ప్రజలను కోరారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

-ముగ్గురిపై కేసు నమోదు



**మంత్రాలయం, మార్చి 17, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో కరా ్ణటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎకై ్సజ్ సిఐ జయరాం నాయుడు శుక్రవారం విలేకరులకు తెలి పారు. వివరాల మేరకు రచ్చుమర్రి గ్రామానికి చెందిన మేకల ముత్తన్న, యా గంటి ప్రహ్లాద అదేవిధంగా మంత్రాలయం పట్టణానికి చెందిన చింతమను గురురాజ అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా కర్ణాటక మద్యాన్ని విక్రయిస ్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వీరివద్ద నుండి మొత్తం 424 కర్ణాటక మద్యం టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీటివిలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.20,000 ఉంటుందని చెప్పారు. వీరి ముగ్గురిని అరెస్టు చేసి రామండ్‌కు తరలించినట్లు తెలియజేశారు. వీరివెంట ఎస్ఐ సోమశేఖర్‌రావు, హెడ్ కానిస్టేబుల్ రబ్బాని, గోపాల్, లింగప్రసాద్, చంద్రమౌళి, రామచం ద్రుడు, నరసింహారెడ్డి, రాధమ్మ, చంద్రన్న ఉన్నారు.

## అక్రమ మద్యం విక్రేత అరెస్ట్

- 51 మద్యం బాటిళ్లు స్వాధీనం

**బేతంచెర్ల, మార్చి17, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గోర్లగుట్ట గ్రామానికి చెందిన బొల్లవరం శ్రీనివాసరెడ్డి అనే అక్రమ మద్యం వి క్రేతను శుక్రవారం అరెస్ట్‌చేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ తెలిపారు. వివరాల మేరకు గ్రామం లోని ఎంపియుపీ స్కూల్ పరిసర ప్రాంతంలో అక్రమ మద్యం విక్రయిస్తున్నా డన్న సమాచారంతో దాడిచేసి శ్రీనివాసరెడ్డి నుండి 24 ఒరిజినల్ ఛాయిస్ ఫుల్‌బాటిళ్లను, 27 డీలక్స్ మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. శ్రీనివాసరెడ్డి పై కేసు నమోదుచేసి చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## భక్తులకు ఇబ్బందులు కలిగించవద్దు - సిఐ శ్రీనివాసులు

**మంత్రాలయం, మార్చి 17, ప్రభాతవార్త:** మంత్రాలయం పుణ్యక్షేత్రానికి వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తూ ఉంటారని కాబట్టి భక్తులకుఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దని సిఐ శ్రీనివాసులు వీధి వ్యాపారస్తులను కోరారు. శుక్రవారం టూరిస్ట్ పోలిస్ స్టేషన్ వద్ద వారిని పిలిపించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శ్రీమఠం ముందు భాగంలోని కారిడార్‌లో వీధి వ్యాపారస్తులు ఎటువంటి వస్తువులను విక్రయించవద్దని సూచించారు. శ్రీమఠం వెనుకభాగంలోని నదీతీర ప్రాంతంలో మాత్రమే విక్రయించాలని వెల్లడించారు. కాబట్టి వ్యాపారస్తులు నియమాలను తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు.

## ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత-2023 అవార్డులకు ధరఖాస్తుల ఆహ్వానం

**కర్నూలు మున్సిపల్, మార్చి 17, ప్రభాతవార్త:** కర్నూలు నగర పాలక సంస్థ నందు మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య-మన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళల నుంచి ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత-2023 అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది. వ్యక్తిగత స్వయం సహాయక చిన్న తరహా, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంకుల శుభ్రం, వ్యర్థాల శుద్ధికరణ, చెత్త సేకరణ, చెత్తతో కళాకృతుల తయారీ తడిచెత్త వినియోగం వంటి విభాగాల కింద కృషిచేస్తున్న మహిళలు దీనికి అర్హులు. అసక్తిగల వారు ఈనెల 22వ తేది లోపు మున్సిపల్ కార్యాలయం వద్ద ధరఖాస్తులను అందజేయాలి. ఎంపికైన వారికి జూన్ 5వ తేదిన జరగనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో అవార్డులను అందజేస్తామని నగర పాలక సంస్థ కమిషనరు ఏ భార్గవ తేజ తెలిపారు.

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి17, ప్రభాతవార్త :** శ్రీగిరి క్షేత్రంలో చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున(ఏ రోజుముందుగా వస్తే ఆరోజు)శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి కుంబోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 11న ఈ కుంభోత్సవం నిర్వహించడం జరుగుతుంది. అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు(కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం)ఈ కుంభోత్సవం జరిపించడం అనవాయితి. కుంబోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహరతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాని ్న పురస్కరించుకోని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం నాడు అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

## బాల్య వివాహాలు చేయడం నేరం

- సచివాలయాలలో అన్ని రకాల సేవలు అందించాలి

- డిఎల్‌డిఓ బాలకృష్ణారెడ్డి



**మంత్రాలయం, మార్చి 17, ప్రభాతవార్త:** సమాజంలోని తల్లిదండ్రులు పిల్లలకు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని డిఎల్‌డిఓ బాలకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్‌అసిస్టెంట్‌లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, సర్వేకింద గర్భిణీలు, 0-5 వయసు గల పిల్లలు, 6-19 వయసు గల పిల్లల అనీమియా సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కింద మెడికల్ ఇనూ ్సరెన్ ్స రూ.5 లక్షల వరకు ప్రజలు పొందగలరు కావున లబ్దిదారులను గుర్తించి సర్వే పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణమస్తు పథకం గూరి ్చ వివరించారు. మీ సేవలో పొందే అన్నిరకాల సేవలు గ్రామ సచివాలయాల్లో అందించాలని కోరారు. బాల్య వివాహాలను అరికట్టడంలో సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎంపిడిఓ ప్రభావతి, సిడిపిఓ నాగమణి, ఎస్‌బిసిసికో-ఆర్డినేటర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమఠం పరిసరాల్లో స్వచ్ఛత పాఖ్వాడ్ కార్యక్రమం



**మంత్రాలయం, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పరిసరాల్లో సిడబ్ల్యుసి, పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో స్వచ్ఛత పాఖ్వాడ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా వాలంటీర్లు తుంగభద్ర నది స్నానపు ఘట్టాలు, శ్రీమఠం పరిసరాలు, నదీతీర ప్రాంతం, శ్రీమఠం ప్రాకారం తదితర స్థలాలలో శు భ్రం చేశారు. పేర్కొన్న చెత్తా, చెదారాన్ని తొలగించారు. గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా 3వ విడత లబ్దిదారుల జాబితా విడుదల

**అవుకు, మార్చి17, ప్రభాతవార్త:** అవుకు మండల పరిధిలోని సచివాలయం-1 లో ఏపీఎం విజయగోపాల్ వైఎస్సార్ ఆసరా 3వ విడత లబ్దిదారుల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం విజయగోపాల్ మాట్లాడుతూ అవుకు మండలంలో వైఎస్సార్ ఆసరా ద్వారా 567 పొదుపు సంఘాలకుగాను రూ.3.35కోట్లు లబ్ది చేకూరిందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన మాటకు కట్టుబడి 3వ విడతను త్వరలోనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది జయమ్మ, రవి, భీమేష్, ఓబులేస్, వివోఏలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటుల్లో మెరిసిన బిజినవేముల అణిముత్యము

**కోవెలకుంట్ల, మార్చి 17, ప్రభాతవార్త :** నీట్ పరీక్షల్లో బిజినవేముల గ్రామానికి చెందిన అణిముత్యము విజయలక్ష్మి మురిసింది. కోవెంలకుంట్ల మండలంలోని బిజనవేముల గ్రామానిఇక చెందిన శీలారెడ్డి ,సరోజమ్మ మనుమరాలు



అయిన విజయలక్ష్మి ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షల్లో 320ర్యాంకు సాదించి తనసత్తాచాటుకుంది. గతంలో నిర్వమించిన యంసెట్ పరీక్షలో కూడా 174వ ర్యాంకు సాదించి ప్రస్తుతము అంద్రమెడికల్ కాలేజిలో యంబిబియస్ చదువతు ఈమె నీట్‌లో ర్యాంకు సాదించింది.

## మధు హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

:- ఎండి హల్లి సర్పంచ్ సుధాకర్

**హొళగుంద, మార్చి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎండి గ్రామంలో మధు హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఎండి హల్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు. శుక్రవారం ఎండి హల్లి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి వ్యాధుల బారిన పడిన వారికి డాక్టర్ డిటి సుభాష్ గుండె వైద్య నిపుణులు, డాక్టర్ బిజి మానసి కంటి వైద్య నిపుణులు ఉచిత వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ, కీళ్ల నొప్పులు, జ్వరానికి, గర్భకోశ తదితర అన్ని వ్యాధులకు ఉచిత వైద్య చికిత్సలు చేసినట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో దాదాపు 172మంది వైద్య పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అందులో 7మందిని మధు ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సునీల్ కుమార్, మధు హాస్పిటల్ యాజమాన్యం, గ్రామపెద్దలు గోవిందరెడ్డి, భీష్మ, ఈరన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న టిడిపి మాజీ ఇంచార్జ్



**ఆదోని రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కుప్పగల్ గ్రామంలో కరిగేని తిమ్మారెడ్డి మినమ్మ వై/ఒ వెంకటేష్ కుమారుడు చి తిమ్మారెడ్డి, సుజాతల వివాహ వేడుకకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ నాయకుడు వడ్డేమాన్ గోపాల్, మాజీ ఎంపిపి మురళీ, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, ఎండి హుసేన్, గిరిధర్, స్థానిక టిడిపి నాయకులు, కుప్పగల్ టిడిపి ఇంచార్జ్ షణ్ముఖ, తిక్కస్వామి, హనుమంతు, అంజి, రవి, రమేష్, అయ్యప్ప, ఎర్రస్వామి, లక్ష్మన్న, వెంకటేష్, ఉరుకుందు, నరసయ్య తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## వీధి దీపాలు ఏర్పాటు

**ఆలూరు రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మూసానపల్లి, కాత్రికి గ్రామాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ ఎంబి పార్వతి, వైసిపి నాయకులు సోములు తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా శుక్రవారం వైసిపి నాయకుడు సోము దగ్గరుండి వీధి దీపాలను వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో వీధిదీపాలు లేకపోవడంతో రాత్రిపూట చిన్నారులు, వృద్దులు, మహిళలు బయటకు రావాలంటే భయాందోళనకు గురయ్యేవారన్నారు. గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వీధిదీపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వీధిదీపాలు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## 'రూ.35లక్షలతో గొర్విమానుపల్లెలో అభివృద్ధి పనులు'



**కొలిమిగుండ్ల, మార్చి 17, ప్రభాతవార్త :** మండలంలోని గొర్విమానుపల్లె గ్రామంలో రూ.35లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, వైసీపీ నాయకులు బివి.జగన్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించి, పనులు ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన రహదారిలో నూతన సిసి రోడ్డు నిర్మాణం, తాగునీటి పైప్‌లైన్ పనులు, డ్రైనేజీ మరమ్మత్తులు, కాలువల క్లీనింగ్ తదితర అనేక పనులను చేపడుతున్నట్లు వారు తెలిపారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో అల్ట్రాటెక్ వారి ఆధ్వర్యంలో ఈ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని సర్పంచ్ రామాంజనేయులు, బివి.జగన్ పేర్కొన్నారు. సుంకప్ప, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మారెమ్మ, సుంకులమ్మ అవ్వల దేవర మహోత్సవం

**హొళగుంద, మార్చి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో గ్రామ ఇలవేల్పు అయిన మారెమ్మ అవ్వ, సుంకులమ్మ అవ్వల దేవర మహోత్సవం శుక్రవారం అశేష జనసందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి మేటి కుంభోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి మొక్కుకున్న పొట్టేళ్లను బలిదానం చేసిన బంధుమిత్రులకు భోజన సదుపాయం కల్పించారు. దేవర మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, దేవరగట్టు ఆలయచైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారుల ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా గ్రామమంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉంటారని మంత్రి సోదరులు తెలిపారు. అంతకుముందు మంత్రి సోదరులకు గ్రామస్తులు పూలతో ఘన స్వాగతం పలికారు. దేవర సందర్భంగా బంధుమిత్రులు, ఆడపడుచులతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. దేవర సందర్భంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. దేవర కావడంతో వాహనాలు అధిక సంఖ్యలో రావడంతో గంటసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప, కోగిలతోట సర్పంచ్ తనయుడు నాగప్ప, మాజీ సర్పంచ్ వెంకటేష్, సింగిల్ విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున, వైసిపి నాయకులు మేలిగిరి, దొడ్డబసప్ప, ఎస్‌కె గిరి, మరిమల్ల, షేక్షావలి, గిరి, ఆలూరు మండల కన్వినర్ వీరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో జలజీవన్ మిషన్ సభ్యుల పూజలు



మహానందీశ్వరుని సన్నిధిలో జలజీవన్ సభ్యుల పూజలు

**మహానంది, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షే త్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం జలజీవన్ మిషన్ సభ్యులు నిర్మల్ చితోర, కుల్దీప్ బద్యాల్ వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వచనం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ మురళీనాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ, బండి శ్రీనివాసులు, జడ్పీటిసి మహేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

## సిబ్బంది సంక్షేమమే లక్ష్యం - జిల్లా ఎస్పీ




**నంద్యాల క్రైం, మార్చి 17, ప్రభాతవార్త:** పోలీస్ కర్తవ్య విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి సంక్షేమమే లక్ష్యంగా పోలీస్‌శాఖ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లో అయా విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది జిల్లా ఎస్పీకి తమ సమస్యలపై విన్నవించుకున్నారు. మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్స్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వేస్టు బదిలీలపై ఎస్పీకి విన్నవించుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పనిచేసే సిబ్బందికి ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణ పరిష్కారం చూపుతామని ఆయన భరోసా కల్పించారు. డిపిఓ అడ్మిస్ట్రేషన్ ఆఫీసర్ నిజాముద్దిన్ పాల్గొన్నారు.

## బిసిలకు సముచిత స్థానం కల్పించిన ఘనత జగనన్నదే

-నంద్యాల జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పోస్టు ప్రసాద్

--తాడేపల్లిలో ఎమ్మెల్సీ జంగాకృష్ణమూర్తి,ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సన్మానించిన నంద్యాల జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పోస్టు ప్రసాద్..



**డోన్,మార్చి17,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బిసిలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న)కే దక్కుతుందని నంద్యాల జిల్లా బిసి సెల్ అధ్యక్షులు వి.యం.వి.కృష్ణప్రసాద్ (పోస్టు ప్రసాద్)అన్నారు.తాడేపల్లిలోని ఫార్చ్యూన్ గ్రాండ్ హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన బీసీ ప్రచార,శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఆయన ఎమ్మెల్సీ జంగాకృష్ణమూర్తి,ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.వారికి ఆయన పూలబొకెలు అందించి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**కర్నూలు రూరల్,మార్చి 17,ప్రభాతవార్త :** అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోడుమూరు నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం పసుపల,బి తాండ్రపాడు గ్రామాల్లో కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటపొలాలను శుక్రవారం బిజెపి నాయకులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీసాల ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ అకాల వర్షానికి రైతులు వేసుకున్న మొక్కజొన్న,ఆముదం,పొగాకు,మినుమలు భారీగా దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. ఈ విషయం అగ్రికల్చర్ అధికారి విశ్వనాథ్‌కి ఫోన్ చేసి నష్టపోయిన రైతుల పంట గురించి వివరించినట్లు తెలిపారు. అలాగే పసుపుల గ్రామంలో అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ సూర్యకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రూరల్ మండల అధ్యక్షుడు బెస్త ఈరన్న,ప్రధాన కార్యదర్శి సద్దల మధుకిషోర్,యువ మోర్చ మండల అధ్యక్షుడు భూపన మధు,ఓబిసి మోర్చ మండల ప్రధాన కార్యదర్శి హేమలేష్,రైతులు మద్దయ్య,వెంకటేష్,చిన్నబాబు,వెంకటరాముడు,తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి 140 ఎకరాల్లో పంటనష్టం



**బనగానపల్లెరూరల్,మార్చి17,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి దాదాపు 140 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లు మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె మండలంలోని తమ్మడపల్లె, నిలువుగండ్ల,జంబులదిన్నె తదితర గ్రామాల్లో మొక్కజొన్న పంట 120ఎకరాలు, అదే విధంగా వరి పంట 20ఎకరాల్లో అకాల వర్షానికి దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు.రైతుల నుండి సమాచారం అందుకున్న తాను వ్యవసాయ సహాయకులతో కలిసి ఆయా గ్రామాల్లోని పొలాలను పరిశీలించి పంటనష్టాన్ని నమోదుచేసినట్లు తెలిపారు.ఈ వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి తెలిపారు.

## వడగండ్లవానకు నష్టపోయిప పంటలు 3469హెక్టార్లు



**కోవెలకుంట్ల,మార్చి 17,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల సబ్‌డివిజన్‌లో అకాలం వడగండ్ల వానకు 3469హెక్టార్లఓ పంటలు దెబ్బతిన్నాయని ఎఓ నిరంజన్ చెప్పారు. గురువారము రాత్రి కురిసిన వడగండ్ల వానకు కోవెలకుంట్ల సబ్ డివిజన్‌లో వివిద పంటలైన మిర్చి, మొక్క జొన్న వరి పంటలు 3469హెక్టార్లలో దెబ్బతిన్నాయని చెప్పారు. అందులో బాగంగా కోవెలకుంల్ల మండలంలోని 1197హెక్టార్లు దొర్నిపాడు మండలంలోఇన 316హెక్లార్లు, ఉయ్యాలవాడ మండలంలో 1230హెక్టార్లు, మొత్తం 3469హెక్టార్ల పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు.

# ఉగాది మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు









**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి17,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో అత యంత వైభవంగా ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఉగాది మహోత్సవాలకు విసృత ఏర్పాట్లు చేయడం జరిగిందని శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్న శుక్రవారంనాడు తెలిపారు.ముఖ్యంగా ఈ ఉత్సవాలలో కర్ణాటక పలు ప్రాంతాల నుంచి మరియు మహరాష్ట్రలోని కొన్ని ప్రాంతాల నుంచి ఆధిక సంఖ్యాలో భక్తులు క్షేత్రాన్ని సందర్శించడం జరుగుతోందని చెప్పారు.ఇప్పటికే భక్తులు ఆదిక సంఖ్యాలో కాలినడకన క్షేత్రంకు చేరుకొవడం జరుగుతుందని వివరించారు.ఈ నేపధ్యాంలోనే భక్తులు సేదతీరేందుకు పలుచోట్ల చలువ పందిళ్లు,భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకొని ఆరుబయలు ప్రదేశాలలో తాత్కలిక విధ్యుద్దికరణ,క్షేత్రపరిదిలో మంచినీటి కుళాయిల ఏర్పాటు,కైలాసద్వారం వద్ద ఐదు సింటెక్ ట్యాంకుల ఏర్పాటు,భక్తులకు మూడు క్యూలైన్ల ద్వారా దర్శనం ఏర్పాట్లు,దేవస్థానం అన్నదాన భవనం నందు అన్నప్రసాద వితరణ,జిల్లా వైద్యఆరోగ యశాఖ సహకారంతో భక్తులకు వైద్యసేవలు,వాహనాల పార్కింగ్‌లకు అనువైన పార్కింగ్ స్థలాలు,భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని పారిశుధ్యానికై ప్రత్యేక ఏర్పాట్లు,తాత్కలిక మరుగుదోడ్ల ఏర్పాటు,భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్ని చోట్ల సూచిక బోర్డులు,ఉత్సావాలల్లో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేకంగా పుష్పాలంకరణ,ఉత సవాలలో భక్తులను రంజింపజేసేందుకు ఆలయ పుష్కరిణి,భ్రామరీకళావేదిక,శివదీక్షా శిబిరాల వద్ద పలు కన్నడ సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అదే విధంగా శ్రీస్వామిఅమ్మవార్ల కైంకర్యంలో భాగంగా గ్రామోత్సవంలో కోలాటం,చెక్కభజన,పగటివేషాలు, బుట్టబోమ్మలు,గోరవనృత్యం,కన్నడ ప్రాంత డోలు వాయిధ్యాలు మొదలైన జానపద కళారూపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

## వైభవంగా శ్రీస్వామి అమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి17,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం గురువారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడప చార పూజ జరిపించబడింది.ఆ తరువాత విశేషంగా అమ్మవారికి అష్టోత్తరం,త్రిశతి,ఖడ్గమాల,సహస్ర్తనామపూజలు,స్వామివారికి సహస్త్రనామార్చన జరిపించబడింది.చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## సర్వేయర్లపై వస్తున్న అరోపణలకు అస్కారం లేకుండా పనిచేయాలి - జిల్లా కలెక్టరు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టరు

నంద్యాల, మార్చి 17, ప్రభాతవార్తః క్షేత్రస్థాయిలో మండల సర్వేయర్లు సరిగా కొలతలు వేయడం లేదని పలురకాల కారణాలు చెబుతూ పెండింగ్‌లో పెడుతున్నారని అనేక ఫిర్యాదులు మీపై అందుతూన్నాయని సర్వేయర్లు క్రమశిక్షణతో చిత్తశుద్దితో పనిచేసి సర్వే ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో ఫారం-6బి భూసేకరణ, ఇళ్ళ పట్టాలు, తదితర రెవిన్యూ అంశాలపై జేసి నిశాంతితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రీసర్వే కార్యక్రమాన్ని నిర్ణిత గడువులోగ పూర్తిచేయాలని ఏడి శ్రీరాములు అదేశించారు. మండల సర్వేయర్లపై అనేక అరోపణలు వస్తున్నాయన్నారు. సర్వే ప్రక్రియలో హద్దులను గుర్తించి హద్దుల రాళ్ళను పాతేందుకు ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. డివిజన్ స్థాయిలో గ్రామ సర్వేయర్లకు, విఆర్వోలకు రీసర్వే ప్రక్రియపై పూర్తిస్థాయి శిక్షణ అవగాహన ఇచ్చేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 4,88,440 మంది ఓట్లర్లను అధార్‌తో అనుసంధానం చేసేందుకు బూత్‌స్థాయి అధికారులు లక్ష్యాలను సాధించి నివేదికలను రోజు అందజేయాలని అదేశించారు. అన్ని మండలాల్లో ఫారం- 6బి పూర్తిచేసి వారం రోజుల్లో 95 శాతానికి రావాలని కలెక్టరు అదేశించారు. జాయింట్ కలెక్టరు టి నిశాంతి మాట్లాడుతూ టాప్-4, టాప్-10 ఉన్న సర్వీసులకు సంబంధించి విఆర్వోలు క్షే త్రస్థాయిలో విచారణ చేసి రిపోర్టులను సమర్పించాలన్నారు. స్పందన అర్జిల పరిష్కారానికి తహశీల్దార్‌లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదేశించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి కంటెంట్ కాకుండా కౌంటర్‌ఫైల్ చేయాలన్నారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్ ఓలు శ్రీని వాసులు, వెంకటరెడ్డి, దాసు అన్ని మండలాల తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

## పోలీస్ సమస్యలు లక్ష్యంగా ఉంచుకున్న జిల్లా ఎస్పీ...



**కర్నూలు క్రైమ్,మార్చి,17,ప్రభాతవార్త :**-పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోరకు శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలిస్ కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు.జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలసు సిబ్బంది మొత్తం 27 మంది హెల్త్ మెడికల్ సమస్యలు మరియు రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు.జిల్లా సిబ్బంది సమస్యలను విని వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు.సిబ్బదికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ఏఓ సురేష్ బాబు స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## అకాల వర్షానికి 4,906 హెక్టార్ల పంట నష్టం -769 గొర్రెలు మృతిచెందాయి




**నంద్యాల, మార్చి 17, ప్రభాతవార్తః** అకాలవర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు కోల్పోయిన పశుసంపదను అంచనా వేసి నష్టపరిహారం ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సామూన్ అధికారులను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో డిఆర్వో పుల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి జయదేవ్ తదితరులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే జిల్లాలో కురిసిన వడగండ్ల వర్షానికి 4906 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 313 హెక్టార్లలో వాణిజ్య పంటలు, 769 గొర్రెలు చనిపోయినట్లు ప్రాధమిక విచారణలో వెల్లడయిందన్నారు. ఈమేరకు భీమ ప్రిమియం, నష్టపరిహారం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వైయస్ఆర్ రైతుభరోసా పిఎం కిసాన్ కింద పెండింగ్‌లో ఉన్న 38,881 మంది రైతులు ఈకెవైసీ తక్షణమే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి అధికదిగుబడులు వచ్చే అంశాలను శాస్త్రవేత్తలు సలహాలు ఇవ్వాలని సూచించారు. నిరుపయోగంగా ఉన్న సాయి టెస్టింగ్ ల్యాబ్‌ను వినియోగంలోకి తేవాలని సూచించారు. సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల భారీనపడి మోసపోవద్దు

**నంద్యాల క్రైం, మార్చి 17, ప్రభాతవార్తః** సైబర్ మోసగాళ్ళ భారీనపడి ప్రజలు మోసపోవద్దని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. ఉగాది ఫ్రీ గిఫ్ట్ అంటూ మోసం చేసే అవకాశం ఉందన్నారు. మోసగాళ్ళ గిఫ్ట్‌లకు అశపడి అకరి ృతులై నేరగాళ్ళ చేతిలో నిలువుదోపిడికి గురయ్యే అవకాశం ఉందన్నారు. డబ్బులు పోయాక బాధపడేకంటే అవగాహనతో వ్యవహారించి జాగ్రత్త పడాలని సూచించారు. ఎస్‌బిఐ అకౌంట్ పేరిట ఎంతో మంది ప్రజలు మోసగాళ్ళబారీనపడుతున్నారన్నారు. ప్రధానంగా పాన్‌కార్డు నంబరు అప్‌డేట్ పేరిట చేస్తున్న మోసాల గురించి చైతన్యం కలిగించాలని అధికారులను అదేశించారు. సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడం ద్వారా సైబర్ నేరగాళ్ల వారి సహాయంతో మీ బ్యాంకులోని ఖాతాసొమ్మును దొంగలిస్తున్నారని తెలిపారు. మీ వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు తెలియకుండా భద్రపరుచుకోవాలి. ఇతర నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యంగా మొబైల్ నంబరు నుంచి వచ్చే లింకును ఎట్టిపరిస్థితుల్లో లీక్‌చేయవద్దన్నారు. సైబర్ నేరానికి గురైన తరువాత బాధపడడం కంటే ముందు నుంచి సైబర్ నేరగాళ్ళపట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఏవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే సమీప దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని లేదా సైబర్ హెల్ప్‌లైన్ నంబరు 1930కి కాల్ చేయాలని ఎస్పీ కోరారు.

## యూనాని వైద్యశాల అభివృద్ధికి సహకరిస్తాం - టీజి భరత్



**కర్నూలు న్యూసిటి, మార్చి 17, ప్రభాతవార్తః** యూనాని వైద్యశాల అభివృద్ధి కోసం టీజీవి సంస్థల తరుపున సహకరిస్తామని ఆ సంస్థల చైర్మన్, కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజి భరత్ తెలిపారు. నగరంలోని యూనాని వైద్యశాలతో పాటు కళాశాలను ఆయన సందర్శించారు. అన్ని విభాగాలు పరిశీలించి అక్కడి వైద్యులను, ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూనాని వైద్యశాల పాతబస్తీ వాసులకు వరం లాంటిందన్నారు. పేద ప్రజలందరు ఇక్కడ వైద్యసేవల కోసం వస్తుంటారన్నారు. ఈవైద్యశాల అభివృద్ధికోసం టీజీవి సంస్థల తరుపున ఎలాంటి సహాయం చేయడానికైనా సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో తక్షణ సహాయం మేరకు సాధారణ రోగులకు అవసరమైన బెడ్లు, లేబర్ రూంలో బెడ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార యక్రమంలో టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ బాషా, ఇబ్రహీం, ఊట్ల రమేష్,మోహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం ద్వారా రూ.1.56లక్షల ఆదాయం



**బనగానపల్లె,మార్చి17,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు డోన్ డీఎస్పీ వై.శ్రీనివాసరెడ్డి ఆధ ్వర్యంలో మరియు బనగానపల్లె పట్టణ సీఐ సుబ్బరాయుడు పర్యవేక్షణలో శుక్రవారం బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌లో అక్రమ మద్యం,నాటుసారా,ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయడం జరిగింది.ఈ వేలంపాటలో మొత్తం 16ద్విచక్రవాహనాలు,4ఆటోలు,ఒక కారు వేలం వేయడం జరిగింది.పాటదారులు ఈ వేలంపాటలో 14ద్విచక్రవాహనాలు,2ఆటోలు,ఒక కారును రూ.1,36,000 అదనంగా జీఎస్టీ చార్జీలను రూ.20,520లతో దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీఐ సుబ్బరాయుడు,ఎస్ఐ పి.రామిరెడ్డి,సెబ్ ఎస్ఐ దౌలత్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ

**ఆస్పరి,మార్చి 17,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి ఆద్వర్యంలో విజేత స్కూల్ కరస్పాండెంట్ మల్లేష్,నారాయణ ప్రైమ్ స్కూల్ కరస్పాండెంట్ నరేష్ ఆచారి,సిపిఎం నాయకులు హనుమంతుల చేతుల మీదుగా ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాసి ఉత్తమ మార్కులతో విజయం సాధించాలన్నారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధిస్తే వారి తల్లిదండ్రులకు,పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లొచ్చన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సమస్య వస్తే ఎస్ఎఫ్ఐ నాయకులను సంప్రదించాలని మండల కార్యదర్శి రవి కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

